వరి ధాన్య కొనుగోలు కంట్రోల్ రూమ్ ప్రారంభం ...



3లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

హెచ్ఐవి మరియు ఎయిడ్స్" పై అవగాహన



3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 103 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 10 ఏప్రిల్ 2026



## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

**శాంతియుత నిరసనలతో ఖండించాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**చిత్తూరు,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య మిగతా2లో...




### సామూహిక అత్యాచారం..
## యువతి హత్య

**- ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన**

**వర్ధన్నపేట,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాయపర్తి మండలంలో సామూహిక హత్యాచారం తీవ్ర కలకలం రేపింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై నలుగురు యువకులు హత్యాచారానికి మిగతా2లో...

### సోషల్ మీడియా పోస్టింగ్‌లపై
## హైకోర్టు ఆగ్రహం

**- పోలీసులు కఠినంగా ఉంటే ఇలా జరిగేది కాదని వ్యాఖ్య**




2లో

### జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు
# అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటి సిఎం భట్టి విక్రామార్క వెల్లడి

**ఖమ్మం,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మిగతా2లో...




### జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్
# సాదర ఆహ్వానం

- కేసీఆర్‌కు, జీవన్‌రెడ్డికి 40ఏండ్లకుపైగా స్నేహం : కేటీఆర్
- కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది : జీవన్‌రెడ్డి
- జగిత్యాలలో జీవన్‌రెడ్డితో కేటీఆర్ భేటీ
- 13 లేదా 27న కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకునే అవకాశం



**జగిత్యాల,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలకపరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి సాదర స్వాగతం పలుకుతున్నట్టు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డితో గురువారం జగిత్యాలలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. నాయకులు ఎల్.రమణ, కె.విద్యాసాగర్‌రావు, కొప్పుల ఈశ్వర్, కె.సంజయ్ కుమార్, పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి వెళ్లిన కేటీఆర్ జీవన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పార్టీలోకి ఆహ్వానించారు. **జిల్లాలో ఘన స్వాగతం.. భారీ బైక్ ర్యాలీ** కేటీఆర్ జగిత్యాల రాకను పురస్కరించుకుని బీఆర్ఎస్ నియోజకవర్గ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. జగిత్యాల శివారులో పార్టీ నాయకులు మిగతా2లో...



## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**భారీగా పోలింగ్ శాతం నమోదు**

**అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** అస్సాం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం మిగతా2లో...

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

- గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా..?
- పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




**హైదరాబాద్,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, మిగతా2లో...



### సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల
## ప్రాణాలు తీసింది

- జలపాతం వద్ద సెల్ఫీ దిగుతూ ముగ్గురు మృత్యువాత
- మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స

**అల్లూరి,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** సరదాగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవాలని యువత పడుతున్న ఆరాటం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. సెల్ఫీ మాయలో పడి తమ వైపు పొంచి ఉన్న ముప్పును తెలుసుకోలేక అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో. మిగతా2లో...

### తల్లిదండ్రులను చూసుకునే
# బాధ్యత పిల్లలదే

## - మంత్రి సీతక్క వ్యాఖ్యలు



**మహబూబాబాద్,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

### పొంగులేటి కాదు..
# పొంగులూటీ

- బాంబులు పేలుతాయన్న బాంబులేటి
- అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు
- క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు
- నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు
- గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం



2లో

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

5 గంటలకు ఆయా రాష్ట్రాల్లో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడు లోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ సాదర ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి వందలాది బైకులతో భారీ ర్యాలీగా జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఇప్పటికే కేటీఆర్ ఆయనతో ఫోన్‌లో చర్చలు జరపగా, ప్రత్యక్షంగా భేటీ అయ్యి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్‌రెడ్డి మధ్య 40ఏండ్లకు పైగా స్నేహం ఉందన్నారు. 2014కు ముందు కూడా పార్టీలోకి ఆహ్వానించామని, ఇప్పుడు మరోసారి ఆహ్వానించామని తెలిపారు. రెండ్రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలుస్తానని జీవన్‌రెడ్డి చెప్పారని అన్నారు. **27నెలలు క్షోభ : మాజీ మంత్రి జీవన్‌రెడ్డి** 27నెలలుగా చాలా క్షోభ అనుభవించానని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. ఇప్పుడు కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని, బీఆర్ఎస్‌తో పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడొచ్చని అన్నారు. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన కోసం కాంగ్రెస్‌కు ఓటేశారని, కానీ రాష్ట్రంలో అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో జీవన్‌రెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించగా, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఏప్రిల్ 13 లేదా 27 న కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# పొంగులేటి కాదు..పొంగులూటీ

**వనపర్తి,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు..

ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏలో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమి ని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుంది. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ ప్రశ్నించారు.

# గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

● పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**హైదరాబాద్,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):**గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. ఈగల్ టీం, పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో తరచూ డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్టులో మరోసారి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు. గురువారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో రూ. 4.6 కోట్ల విలువ చేసే 13.2 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి థాయ్ ఎయిర్ వేస్ ఫ్లైట్ లో వచ్చిన ప్రయాణికుడి బ్యాగ్ తనిఖీ చేయగా గాంజా లభ్యమైనట్లు తెలిపారు అధికారులు. అతడి నుంచి 13.2 కిలోల హైడ్రోఫోనిక్ గాంజా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అధికారులు.ప్రయాణికుడితో పాటు డ్రగ్స్ నెట్వర్క్ నిర్వహిస్తున్న మరో నిందితుడిని కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు. 2025-26 సంవత్సరంలో మొత్తం 160 కిలోల హైడ్రోఫోనిక్ గంజా స్వాధీనం చేసుకొని 30 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు.

# వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

- కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ



**హైదరాబాద్,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడువు పెంచాలని కోరారు. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒ.ఓలకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

# వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు తెలప వచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని ఎస్పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

# సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**అమరావతి,ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** సామాజిక మాధ్యమాల పోస్టింగ్‌లపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2029లో మీరు చేసే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నట్లు ఫ్లెక్సీలు పెడతారా? అంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటే ఎంత ధైర్యం ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరిని విధ్వంసం చేస్తారు.. రాష్ట్రాన్నా? రాష్ట్ర ప్రజలనా? అని ప్రశ్నించింది. సీఎంను అవమానించడ మంటే 5 కోట్ల ఆంధ్రులను అవమానించడం కాదా? వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడుతారా? అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరిచ్చారు అన ఇప్రశ్నించింది. వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతం అయ్యేదే కాదు. కోర్టులు, చట్టమంటే భయం కలిగేలా పోలీసుల చర్యలు ఉండాలి. పోలీసులు కఠినంగా ఉంటే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం ఎలా వస్తోంది? అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది. వైకాపా సోషల్ మీడియా పూర్వ ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఈ కేసులో హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తూ ఉన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

# సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

(మొదటి పేజీ తరువాయి)

అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అనంతగిరి మండలం మూలగుమ్మిలో సెల్ఫీ దిగుతూ నలుగురు బాలికలు జలపాతంలో పడిపోయారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బాలిక అంజలి పరిస్థితి విషమంగా ఉంది. బాలికను అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. మృతులు త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16)ను హుకుంపేట మండలం జుంబువలస వాసులుగా స్థానికులు గుర్తించారు. ఇటీవలే వీరంతా ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెల్ఫీ పిచ్చి వీరిని ప్రమాదంలోకి నెట్టేసింది. తాజాగా అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. సెల్ఫీ సరదా ముగ్గురు యువతుల ప్రాణాలను బలిగొంది. అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ మల్లంగుమి గ్రామ సమీపంలో ఉన్న జలపాతం వద్ద నలుగురు యువతులు సరదాగా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు మృతి చెందగా... మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురమ్మాయిలు జలపాతం సమీపంలో నిలిచి ఉండగా.. మరొక అమ్మాయి సెల్ఫీ తీస్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు నలుగురు అమ్మాయిలను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ముగ్గురు యువతులు మరణించారు. ఓ యువతిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు బూర్జ పంచాయతీ జంబు వలస గ్రామానికి చెందిన త్రిష, పవిత్ర, రత్నకుమారిగా గుర్తించారు. అంజలి అనే మరో యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతుల మృతితో జంబు వలస గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సామూహిక అత్యాచారం..యువతి హత్య

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడ్డారు. తమ కుమార్తె(21)పై బుధవారం రాత్రి రావూరు తండాకి చెందిన నలుగురు అత్యాచారం చేశారని యువతి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ తర్వాత అత్యంత పాశవికంగా ఆమెను చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను ఉరి వేసి చంపేశారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. బాధితురాలు తీవ్ర రక్త స్రావంతో మృతిచెందిందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వర్ధన్నపేటలో మార్చురీ ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిరలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

(మొదటి పేజీ తరువాయి)

కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్దిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండలో జాతీయ సెమినార్ ముగింపు

### ఇన్నోవేషన్, ఫింటెక్, MSMEs, గ్రీన్ ఎకానమీపై కీలక చర్చలు..

**హనుమకొండ, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హనుమకొండ వాణిజశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సెమినార్ నేడు ముగిసినదని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ తెలియజేశారు.ఈ సెమినార్ ఇనవేటింగ్ కామర్స్ అండ్ బిజినెస్ ఫర్ ఇంక్లూజివ్ అండ్ సస్టైనబుల్ గ్రోత్ ఫింటెక్-మీవీజుం అండ్ గ్రీన్ స్ట్రాటజీస్ ఇన్ ఇండియా అనే అంశంపై నిర్వహించబడిన ఈ సెమినార్ లో వ్యాపార రంగంలో ఇన్నోవేషన్స్ ప్రాధాన్యత, నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడం, సూక్ష్మ చిన్న మధ్యతరగతి సంస్థలు ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ని ఏ విధంగా పొందాలని విషయాన్ని, వాటి ప్రాధాన్యత, బ్యాంకింగ్ రంగంలో వస్తున్న టెక్నాలజీ మార్పులు, మొబైల్ బ్యాంకింగ్, గ్రీన్ ఎకానమీ, షస్టేనేబుల్ గ్రోత్ పై కీలక ఉపన్యాసాలు మరియు వివిధ పేపర్ ప్రజెంటేషన్ జరిగినాయి. సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో సెమినార్ కన్వీనర్ ప్రొఫెసర్ డి రాజశేఖర్ రెండు రోజులుగా జరిగిన సెమినార్ వివరాలను జరిగిన చర్చలను సమావేశానికి వివరించినారు సమావేశానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ శ్రీవాత్సవ కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ గారు మరియు అతిథులుగా ప్రొఫెసర్ నరసింహ చారి ప్రొఫెసర్ చంద్రమౌళి హాజరైనారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొఫెసర్ శ్రీవాత్సవ గారు మాట్లాడుతూ







20047 వరకు అభివృద్ధి చెందిన దేశంగా మారుతూ ఐదు ట్రిలియంలఎకానమీ గాఅభివృద్ధి చెందాలని ఆశయం చాలా ఉన్నతమైనదని దానిని చేరడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అంతేకాకుండా ప్రతి పౌరునికి కనీస అవసరాలు తీరాల్సిన అవసరం ఉన్నదని చిన్నతర సంస్థలనేవి పురాతన భారతదేశ నుండి కొనసాగుతూ ఆర్థిక వ్యవస్థలో ఉన్నవని వ్యాపార సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశం లాభార్జన కాకుండా నేడు ప్రజలు మరియు పర్యావరణము పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని అందుకుగాను భారత ప్రభుత్వం గ్రీన్ ఇనిషియేటివ్స్ తీసుకోవడమైనదని తెలియజేసినారు ప్రతి ఒక్కరూ నీటి నీటిని పొదుపుగా వాడడం అవసరం లేనప్పుడు కరెంటును వినియోగించుకోకపోవడం వల్ల దేశానికి తమ వంతు కర్తవ్యం నిర్వహించిన వారు అవుతారని తెలియజేసినారుఈరోజు మొదటి సెషన్ లో కీలక ఉపన్యాసం చేసిన ప్రొఫెసర్ డి రమేష్ బాబు ఎస్ఆర్ యూనివర్సిటీ వారు మాట్లాడుతూ అధ్యాపకులు ఐపిఆర్ ని ఏ విధంగా పొందవలెను అనే విషయాన్ని కూలంకషంగా వివరించారు. తదనంతర సెషన్ లో గ్రీన్ ఎకానమీ మరియు సస్టైనబుల్ ప్రాక్టీస్ పై జరిగిన సెషన్లు సెషన్ చైర్మన్ గా డాక్టర్ గోపాల సుదర్శనం పర్యావరణ పరిరక్షణ వ్యాపార పరిశ్రమ వ్యాపార సంస్థలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ప్రొఫెసర్ రవికాంత్, డాక్టర్ జీకే కుమార్, డాక్టర్ శివ నాగ శ్రీనివాస్ ఈ సెషన్ కోఆర్డినేటర్ గా వివరించారు.తదనంతర సెషన్ లో ఆర్థిక అక్షరాస్యత సూక్ష్మ మధ్యతరహా చిన్న సంస్థల ఎదుగుదల అనే అంశంపై నిర్వహించబడిన సెషన్ కి అధ్యక్షులుగా ప్రొఫెసర్ రాజేశం గారు రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ రాహుల్ మరియు కోఆర్డినేటర్లుగా డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ డాక్టర్ ఉమాదేవి వ్యవహరించారు ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత అనేది కేవలం 27 శాతం ఉండడం అనేది చాలా బాధాకరమైన విషయ మని ఆర్థిక అక్షరాస్య పెంచడంలో ప్రతి ఒక్కరు భాగ స్వామ్యం అవసరమని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో డాక్టర్ స్టాఫ్ క్లబ్ సెక్రటరీ రవికుమార్ డాక్టర్ జె చిన్న ,డాక్టర్ శివ నాగ శ్రీను, డాక్టర్ యాకూబ్ ,డాక్టర్ ఉమాదేవి ,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ బి శ్రీనివాస్, డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ ,డాక్టర్ నవీన్ ,డాక్టర్ వినయ్, బాలచందర్ ,మాధవ శంకర్, డాక్టర్ సునీత, డాక్టర్ వందన అధ్యాపక బృందంపాల్గొన్నారు.

# వరి ధాన్య కొనుగోలు కంట్రోల్ రూమ్ ప్రారంభం ...

● జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ● రైతులు సమస్యల పరిష్కారం కోసం

**9347416178 నంబర్‌కు కాల్ చేయండి.**



**ములుగు జిల్లా, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాసంగి (రబీ) 2025-26 సీజన్ కలెక్టరేట్ లోని సివిల్ సప్లై కార్యాయం లో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు.సమస్యల పరిష్కారం కోసం రైతులు9347416178 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి (రబీ) 2025-26 సీజన్ ప్రారంభమైన సందర్భంగా ములుగు జిల్లాలోని వరి ధాన్య కొనుగోలు ప్రక్రియను సులభతరం చేసేందుకు, రైతులకు ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని జిల్లా సివిల్ సప్లయ్ కార్యాలయం లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం, రవాణా, మద్దతు ధర ఇతర సాంకేతిక ఇబ్బందులు తలెత్తినప్పుడు రైతులకు కంట్రోల్ రూమ్ ద్వారా తక్షణ పరిష్కారం లభిస్తుందని, సమస్యల ఫిర్యాదుల కోసం 9347416178 నంబర్‌ను సంప్రదించవచ్చని స్పష్టం చేశారు.రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా పౌరసరఫరాల శాఖ అదికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, సివిల్ సప్లై డి యం కృష్ణవేణి, డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ జయంతి ఉత్సవాలకు బీఎస్పీ శంఖారావం

● ఈనెల 14న హనుమకొండలో బీఎస్పీ భారీ బహిరంగ సభ



**పెద్దపల్లి,ఏప్రిల్ 09: (పిసిడబ్ల్యూన్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14న హనుమకొండలోని కేడీసీ గ్రౌండ్‌లో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనరసయ్య వెల్లడించారు.గురువారం జిల్లా కేంద్రంలోని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈ సభకు సంబంధించిన గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఇరుకుల్ల రాజనరసయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ జోన్ ఇంచార్జి వరికిల్ల మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సభకు జిల్లాలోని మూడు నియోజకవర్గాల నుండి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్,సీనియర్ నాయకులు పెగ నరేష్,కాదాసి రవీందర్,మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్,పెద్దపల్లి నియోజకవర్గ కోశాధికారి మల్లారపు రవీందర్,రామగుండం నియోజకవర్గ ఇంచార్జి జింక ఉదయ్,అధ్యక్షులు జనగామ లింగయ్య,ఎల్ల స్వామి,కార్పొరేషన్ అధ్యక్షులుబివిఎఫ్ విష్ణు,నాయకులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి మరియు ఎయిడ్స్" పై అవగాహన

**ములుగు, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -99 డేస్ కార్యక్రమంలో హెల్త్- వీక్ లో భాగంగా " హెచ్ఐవి మరియు ఎయిడ్స్" పై అవగాహన కార్యక్రమాలు, హెచ్ఐవి స్క్రీనింగ్ క్యాంపులు మరియు వాక్ తాన్ (ఝశ్రీన్ఫ్త్రశీఅ) నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు , జి జి హెచ్ ఆసుపత్రి సూపర్ ఇండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ గార్లు జండా ఊపి హెచ్ఐవి మరియు ఎయిడ్స్ ర్యాలీనీ ఉద్దేశించి డిఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు , పరీక్షల, నివారణ చర్యలు, కౌన్సిలింగ్ సెంటర్లు మరియు చికిత్స గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్యవంతులను చేయాలని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో ప్రజలు ప్రజాప్రతినిధులు యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఈ వ్యాధిని వారించవచ్చునని వివరించారు. గ్రామాలలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి గురించి గ్రామసభలలో ఇతర మీటింగ్లలో మాట్లాడాలని తెలిపారు. హెచ్ఐవి ఎయిడ్స్




వ్యాధి అనేది ఒక వైరస్ వల్ల ఒకరి నుండి ఇంకొకరికి హెచ్ఐవి వైరస్ కలిగిన రక్త మార్పిడి వల్ల, కలుషితమైన సిరంజిలా వల్ల సురక్షితం కానీ సంభోగం వల్ల వల్ల ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని, కరచాలనము టాయిలెట్స్ ఈ వ్యాధి వ్యాప్తి చెందని వివరించారు. అనంతరం జిజిహెచ్ లో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమాల్లో జిజిహెచ్ సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పరీక్షలు చేసుకోవాలని పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. డిఎం అండ్ హెచ్ ఓ మరియు జిజిహెచ్ సూపరిండెంట్ మైత్రి ట్రాన్స్ క్లినిక్ ను సందర్శించి ట్రాన్స్ జెండర్స్ ఈ క్లినిక్




సేవలను వినియోగించుకోవాలని ఈ క్లినిక్ ప్రతి గురువారము ట్రాన్స్ జెండర్స్ కు వైద్య సేవలు అందిస్తుందని వివరించారు. హెచ్ఐవి ఎయిడ్స్ ర్యాలీ జిజిహెచ్ ములుగు నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ వరకు నినాదాలతో నిర్వహించారు మానవహారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగనేష్ మెడికల్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్పతి, ఫిజీషియన్ డాక్టర్ బిక్షపతి రావు, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధా హెల్త్ ఎడ్యుకేషన్ భాస్కర్ హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్ డిస్టిక్ కోఆర్డినేటర్ జ్యోతి, రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రభుత్వ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, మెడికల్ కాలేజ్ విద్యార్థులు, స్టాఫ్ నర్సులు,ఆశ వర్కర్లు,సిబ్బంది, మరియు హెచ్ఐవి మీద పనిచేస్తున్న దిశ జూవీ జ్యోతి, ×జుజ కౌన్సిలర్లు ,స్వచంధ సంస్థలైన మారి, లింక్ వర్కర్స్ ,సంపూర్ణ సురక్ష , నెట్వర్క్ సిబ్బంది పాల్గొన్నారు.

# 11న ప్రజా అవగాహన సదస్సు




**హైదరాబాద్, ఏప్రిల్ 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఔషధ నియంత్రణ శాఖ, తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 11వ తేదీన శనివారం ఉదయం 9 గంటలకు కింగ్ కోఠిలోని కెమిస్ట్ భవన్ లో మాదక ద్రవ్యాల నియంత్రణ అండ్ నియంత్రణ బలోపేత దినోత్సవం అనే ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహాకులు తెలిపారు. ఈ సందర్భంగా అబిడ్స్ తాజ్ మహల్ హోటల్ నుంచి కెమిస్ట్ భవన్ వరకు అవగాహన ర్యాలీ ఉంటుందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా అలవాటుగా మారే ఔషదాల దుర్వినియోగాన్ని నివారించడం, సురక్షితమైన, నాణ్యమైన ఔషదాల లభ్యతను నిర్ధారించడం దీని ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సదస్సు పోస్టర్ ను గురువారం వారు అవిష్కరించారు. ఈ సదస్సులో తెలంగాణ మత్తుపదార్థాల నియంత్రణ పరిపాలన సహాయ సంచాలకులు టి.రాజమౌళి, డ్రగ్ ఇన్స్పెక్టర్స్ వి.అజయ్, ఇ.తిరుపతి, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అధ్యక్షులు డాక్టర్ ఫిసులాల్ జైన్, ప్రధానకార్యదర్శి సంజయ్ కుమార్ మోడీ, కోశాధికారి సిహెచ్ ఆనంద్ కుమార్ గౌడ్, సలహా కమిటీ చైర్మన్ మందా సూర్యప్రకాష్, సభ్యులు సంజయ్ కుమార్ జైన్, ఎం.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్‌క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయం




### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఏప్రిల్ 9(పిసీడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ చేస్తున్న కృషి అభినందనీయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం కాప్రా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూపొందించిన శ్రీ పరాభవ నామ సంవత్సర తెలుగు క్యాలెండర్ 2026-27 ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజానికి నిష్పక్షపాత సమాచారాన్ని అందించే జర్నలిస్టులు అనేక సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ ముందుకు రావడం చాలా సంతోషమని పేర్కొన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఆర్థిక భద్రత, ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాలలో కాప్రా ప్రెస్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని ఆయన అభిప్రాయపడ్డారు. మీడియా సమాజానికి నాల్గవ స్థంభంగా నిలుస్తుందని, జర్నలిస్టుల అభివృద్ధి ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విటల్ నాయక్, బిఆర్ఎస్ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు గోగికర్ శివకుమార్, కాంగ్రెస్ నాయకుడు టిల్లు యాదవ్, బిజెపి డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్య రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వెంకటాచలం, సంపత్ రావు, కె. ఉమా శ్రీధర్, సోమేష్ నాయుడు, రాజు యాదవ్, మురళీ దేవ్ గౌడ్, కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి,ఉపాధ్యక్షులు యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్ రావు, గార్లపాటి శ్రీనివాస్ రావు, గోవిందుకుంట్ల ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ, మాజీ కోశాధికారి యాటరాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి "విద్యుత్ ప్రజా బాట" కార్యక్రమం విజయవంతం




**ములుగు జిల్లా, ఏప్రిల్ 09 (పిసిడబ్ల్యూ న్యూస్):**మండల కేంద్రంలోని 12వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి మరో కీలక అడుగు పడింది. వార్డు మెంబర్ శ్రీమతి కోయిల కృష్ణవేణి ఆధ్వర్యంలో, విద్యుత్ శాఖ డీఈ జె. పురుషోత్తం మరియు ఏఈ జె. స్వామి పర్యవేక్షణలో "విద్యుత్ ప్రజా బాట" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి వార్డు పరిధిలో ప్రతి ఇంటిని సందర్శించి, ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను వినడం ద్వారా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. స్థానికులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా వార్డు మెంబర్ కోయిల కృష్ణవేణి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేస్తానని తెలిపారు.

## అమృత తాటి బెల్లం చాయ్ కాఫీ హోటల్ ప్రారంభం

**- ముఖ్యఅతిథిగా మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి**



**ఫిర్యాదిగూడ ఏప్రిల్ 09(పిసిడబ్ల్యూ న్యూస్):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ నందు యజమాని జి.దత్తాత్రేయ నూతనంగా ఏర్పాటు చేసిన అమృత టీ హోటల్ ను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి వారి చేతులు మీదుగా ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియ జేసారు. ఇక్కడ హానికరమైన రసాయనాలు వాడమని స్వచ్ఛమైన తాటి బెల్లం తోనే చాయ్ మరియు కాఫీ తయారు చేస్తామని ఇక్కడ చాయిలో ఎలాంటి రంగులు హానికరమైన పదార్థాలు కలపమని స్వచ్ఛమైన తేయాకును వాడుతామని ఈ తాటి బెల్లం వాడడం ద్వారా శరీరంలోని అవయవాలు మలినాలు తొలుగుతాయని గుండెకు సంబంధించిన రక్తనాళాల్లో ఉత్తేజ పరుస్తాయని ఇలాంటి స్వచ్ఛమైన తాటి బెల్లం ఆరోగ్యాన్నిస్తుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుల్లెట్ శంకర్, శ్రీరాములు గౌడ్,పాశం నరేందర్ రెడ్డి, కాకతీయ నగర్ కాలనీ భాగ్య శంకర్ రెడ్డి, సందీప్, రాంప్రసాద్, విక్రమ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని మీసేవను సీజ్ చేసిన ఉప్పల్ ఎమ్మార్వో చౌహాన్




**ఉప్పల్ ఏప్రిల్ 09(పిసిడబ్ల్యూ న్యూస్):** వెంకట్ రెడ్డి నగర్ లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న హేమంత్ మీ సేవ కేంద్రాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఉప్పల్ ఎమ్మార్వో చౌహాన్ మీ సేవ కేంద్రాన్ని సందర్శించి సీజ్ చేశారు. అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మీ సేవ కేంద్రాల పై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఇంటర్నెట్ సెంటర్ లంటూ ఏర్పాటు చేస్తూ మీ సేవ కేంద్రాలను బోర్డులను పెట్టి ప్రజలను మోసగిస్తున్నారు.ప్రజలు గమనించాలని ఆయన సూచించారు.అనుమతి లేకుండా మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.

## జమాతే ఇస్లామీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ అవగాహన కార్యక్రమం...



**కరీంనగర్,ఏప్రిల్09(పీసీడబ్ల్యూన్యూస్):** జమాత్ ఇస్లామీ మక్రంపురా ఆధ్వర్యంలో, APCR సహకారంతో కరీంనగర్‌లోని మస్జిద్ జాఫ్రీలో SIR అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమీర్ మౌలానా అబ్దుల్ హయ్ షుఐబ్ లతీఫీ మాట్లాడుతూ, దేశీయ మరియు ముస్లిం సమాజ సమస్యల పరిష్కారానికి జమాత్ ఇస్లామీ కట్టుబడి పనిచేస్తోందన్నారు. SIR అంశంపై సమాజంలోని పెద్దలు, యువత, ముఖ్యంగా సామాజిక కార్యకర్తలు చురుకుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే సంబంధిత ప్రభుత్వ అధికారులతో కలిసి SIR క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమం మస్జిద్ జాఫ్రీ ఖతీబ్ మౌలానా అబ్దుల్ ఫతహ్ లతీఫీ ఖురాన్ పారాయణంతో ప్రారంభమైంది. ఎస్ ఐ ఆర్ మాస్టర్ ట్రైనర్ ముజీబ్ మహ్మూద్ మ్యాపింగ్‌పై సవివరంగా వివరించారు. మొహమ్మద్ ఇహ్తేషామ్ హక్ ఓటర్ వివరాలను ఆన్లైన్‌లో ఎలా తెలుసుకోవాలో ప్రొజెక్టర్ ద్వారా ప్రాయోగికంగా వివరించారు. లా విద్యార్థి సల్మాన్ సిద్దిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురుషులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా అఖీల్ ఉజ్ జమాన్ కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముతినేని రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 9 (పిసీడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పాత కప్రా మున్సిపాలిటీ కార్యాలయంలో వికలాంగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యతిధిగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముతినేని విరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వికలాంగుల సమస్యలను నేరుగా తెలుసు కునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 100 ప్రాంతాల్లో ఇటువంటి గ్రీవెన్స్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కార్యక్రమనికి వచ్చిన 96 మంది వికలాంగులు తమ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు. చైర్మన్ ప్రతి ఒక్కరి సమస్యను విని అర్హులైన వారి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వికలాంగులు ప్రధానంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, పెన్షన్లు, వైద్య సహాయం మరియు ఇతర మౌలిక సదుపాయాల గురించి విన్నవించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల పక్షపాతి కాబట్టి మీ అభ్యర్ధనలకు మేలు జరుగుతుంది అని ఆశీద్దాం ప్రభుత్వం కల్పిస్తున్న పలు ప్రయోజనాలను ఈ సందర్భంగా గుర్తు



చేశారుకళ్యాణ లక్ష్మి ఇద్దరు వికలాంగులు వివాహం చేసుకుంటే కళ్యాణ లక్ష్మితో పాటు అదనంగా 2 లక్షల రూపాయల ప్రోత్సాహకంఇళ్ల స్థలాల కేటాయింపు లో 5% రిజర్వేషన్.కోర్టు ఉద్యోగాలలో 4% రిజర్వేషన్.ఉన్నత విద్యలో 5% రిజర్వేషన్.రాజీవ్ వికాసం పథకంలో 5% రిజర్వేషన్.వికలాంగ క్రీడాకారుల కోసం ప్రత్యేక 'పారా స్పోర్ట్స్ పాలసీ' అమలు.40% పైన వైకల్యం ఉన్న వారికి అవసరమైన సహాయక ఉపకరణాల పంపిణీ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, డిప్యూటీ కమిషనర్, కప్రా P.O., CDPO, అల్వాల్ BRB కో-ఆర్డినేటర్, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు (ఇూనాాం), మరియు NPRD రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్, TVHS రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో షరతులు వద్దు

**ఫంగస్ పేరుతో రైతులను వేధించడం దారుణం**

**మార్క్‌ఫెడ్ అధికారుల తీరుపై బీజేపీ జిల్లా అధ్యక్షుల ధ్వజం నెల్లూరి కోటేశ్వరరావు ఆగ్రహం**

**ఖమ్మం, ప్రతినిధి ఏప్రిల్ 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు రోడ్లపై పడిగాపులు కాస్తుంటే, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ముఖ్యంగా కొనిజర్ల , వైరా మండలాల్లో రైతుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో మొక్కజొన్న సాగు చేసిన రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన స్పందిస్తూ, ప్రభుత్వం తక్షణమే ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి గింజనూ సేకరించాలని డిమాండ్ చేశారు. పెట్టుబడి పెరిగి, దిగుబడి ఆశించిన స్థాయిలో వచ్చినా, మార్కెట్‌లో సరైన మద్దతు ధర లేక రైతులు కుమిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ మొక్కజొన్న ధర కేవలం రూ. 1700 నుండి 1800 వరకు మాత్రమే పలుకుతోందని, ఇది రైతులకు కనీస పెట్టుబడి కూడా రాని పరిస్థితిని కల్పిస్తోందని కోటేశ్వరరావు పేర్కొన్నారు. రైతులు



పండించిన నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువస్తే, మార్క్‌ఫెడ్ అధికారులు ఫంగస్ మరియు సన్నాల పేరుతో కొర్రీలు పెడుతూ కొనుగోళ్లు నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో పంటను పరిశీలిస్తే నాణ్యత బాగానే ఉన్నప్పటికీ, అధికారులు కావాలనే కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మార్కెట్ చైర్మన్ స్వయంగా జోక్యం చేసుకుని, నాణ్యత పరీక్షల పేరుతో రైతులను వేధించకుండా చూడాలని ఆయన కోరారు.మరోవైపు ప్రకృతి ప్రకోపం రైతును మరింత ఆందోళనకు గురిచేస్తోంది. జిల్లాలో అకాల వర్షాలు, ఈదురుగాలుల కారణంగా కల్లాల్లో ఉన్న మక్కలు తడిసి ముద్దవుతున్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో జాప్యం జరగడంతో, రైతులు తమ పంటను కాపాడుకోలేక తక్కువ ధరకే దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని



కోటేశ్వరరావు వివరించారు. వర్షానికి తడిసి రంగు మారిన గింజలను దళారులు అసలు కొనరని, ఒకవేళ కొన్నా కారుచౌకగా అడుగుతున్నారని, ఈ పరిస్థితుల్లో రైతుకు ఆత్మహత్యలే శరణ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ వ్యవహారంపై స్పందించి మార్క్‌ఫెడ్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నెల్లూరు కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి, తడిసిన పంటను సైతం మద్దతు ధరకే కొనుగోలు చేసి అన్నదాతను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మందడపు సుబ్బారావు, బండారు నరేష్, కావిడ మురళీకృష్ణ, యాస సత్యనారాయణ, కవిడ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్.ఎస్.యు.ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎన్.ఎస్.యు.ఐ పథకావిష్కరణ..**

**రక్తదాన శిబిరం.. ఇందిరాగాంధీ విగ్రహానికి పాలాభిషేకాలు..**

**కేక్ కటింగ్‌లతో సంబరాలు చేసుకున్న విద్యార్థులు, కార్యకర్తలు**

**విద్యార్థుల సమస్యలు హక్కుల సాధన కోసం ఆవిర్భవించిన ఎన్.ఎస్.యు.ఐ**

**విద్యార్థులలో దేశభక్తి లౌకిక భావం పెంపొందించడమే ఎన్.ఎస్.యు.ఐ లక్ష్యం.**

**విద్యారంగంలో తెలంగాణ ఈ దేశానికే రోల్ మోడల్‌గా నిలువనుంది: చొప్పదండి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు, మేడిపల్లి సత్యం**





**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు ఎన్.ఎస్.యు.ఐ (నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ సుమంత్, జిల్లా మాజీ ఎన్.ఎస్.యు.ఐ కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వేడుకలకు చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కాంగ్రెస్ నేత ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులతో కలిసి ఎన్.ఎస్.యు.ఐ జెండా ఆవిష్కరించినారు. అనంతరం ఎన్. ఎస్.యు.ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు యం.డి.ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు రక్త దాన శిబిరాన్ని మేడిపల్లి సత్యం ప్రారంభించిగా దాదాపు 10 మంది కార్యకర్తలు రక్త దానం చేసినారు. ఈ సందర్భంగా ఎన్.ఎస్.యు.ఐ మాజీ ప్రధాన కార్యదర్శి బసవేని తేజస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం నాయకులతో కలిసి కట్ చేసి కార్యకర్తలకు పంచి శుభాకాంక్షలు తెలియజేసినారు, తదుపరి మొట్టమొదటి కరీంనగర్ జిల్లా



ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ని మేడిపల్లి సత్యం పార్టీ శ్రేణుల సమక్షంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ దేశంలో విద్యారంగం మరియు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమించడానికి ఆ సమస్యలను పరిష్కరించడం కోసం ఆరోజు నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా ను కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా స్థాపించడం జరిగింది, ఎన్.ఎస్.యు.ఐ ముఖ్యంగా విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించాలి, లౌకిక భావాలను పెంపొందించాలనె లక్ష్యంతో ఎన్.ఎస్.యు.ఐ ని ఆరోజు స్థాపించడం జరిగింది, ఎన్.ఎస్.యు.ఐ లో విద్యార్థి దశ నుండే రాజకీయ లక్షణాలు అలవర్చుకొని భవిష్యత్తు తరాలకు గొప్ప నాయకత్వాన్ని అందించాలనే లక్ష్యంతో ఎన్.ఎస్.యు.ఐ స్థాపించడం జరిగింది. ఈ వ్యవస్థలో పనిచేసిన అనేకమంది నాయకులు మంత్రులుగా ముఖ్యమంత్రులుగా కేంద్ర మంత్రులుగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా దేశవ్యాప్తంగా అనేక పదవులు చేపట్టినారు భవిష్యత్తులో రాహుల్ గాంధీ నాయకత్వంలో ఎన్.ఎస్.యు.ఐ ని మరింత పటిష్టం చేసి దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల సాధన కోసం ముందుకు పోదామని ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యారంగాన్ని ఈ దేశానికి ఒక రోల్ మోడల్ గా ఎంతో కృషి చేయడం జరుగుతుంది దాంట్లో భాగంగా గత రెండు సంవత్సరాలుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు గాని స్పోర్ట్స్ యూనివర్సిటీ గాని ఐటీ సెల్ గాని ఉస్మానియా యూనివర్సిటీ లాంటి ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలను బలోపేతం చేయడం మెస్ చార్జీలను డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచి స్టూడెంట్స్ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది భవిష్యత్తులో విద్యారంగంలో ఈ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా ఆవిర్భవించబోతుందని గతంలో నేను మరియు వైద్యుల అంజన్ కుమార్ గారు ఎన్.ఎస్.యు.ఐ లో పనిచేయడం జరిగిందని ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి రాష్ట్ర కమిటీ లో పనిచేసే ఈరోజు ఎమ్మెల్యేగా అవకాశం వచ్చిందంటే నాడు ఎన్.ఎస్.యు.ఐ ఇచ్చిన స్ఫూర్తితోనే సాధ్యమైందని తెలియజేస్తూ ఈ సందర్భంగా విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎన్.ఎస్.యు.ఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, పత్తి మధుకర్ రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, పర్వత మల్లేశం, వరాల నర్సంగం, మాజీ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుర్రం వాసు, పల్లి వెంకట్ రమణ రెడ్డి, సనత్ రెడ్డి,పెదపెల్లి గోపాల్ ఎన్.ఎస్.యు.ఐ జిల్లా నాయకులు, కోరిపు వెంకటేష్, భీమ్ ప్రేమకుమార్, తాళ్ల మనోహర్, కోడూరు రవీందర్ గౌడ్, రాచర్ల పద్మ, సత్తినేని శ్రీకాంత్, స్వప్న శ్రీ, నూనె గోపాల్ రెడ్డి, ఫహాద్, కరీం, సుధాకర్ నాయక్, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, లాయిక్, లావుడ్యా రంగనాయక్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో విలీనం చేయాలి: ఏలూరి శ్రీనివాసరావు

### భద్రాచలంలో ఏప్రిల్ 13న భారీ అభ్యర్థన సదస్సు నిర్వహణ

**ఖమ్మం, ప్రతినిధి ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాచలం పరిసర ప్రాంత అభివృద్ధి మరియు ప్రజలకు సౌకర్యాల కల్పన దృష్ట్యా ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలని టీజీఈజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఖమ్మంలోనే టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం పుణ్యక్షేత్ర సమగ్ర అభివృద్ధి కోసం పురుషోత్తపట్నం, గుండాల పిచ్చికలపాడు, ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడం అత్యవసరమని తెలిపారు. ప్రస్తుతం ఈ గ్రామాల ప్రజలు వైద్య, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ సేవల కోసం వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కార్యాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ సోమవారం (ఏకాదశి) న భద్రాచలంలోని పాత ఆర్ & బి బిల్డింగ్ మైదానంలో




ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భారీ "అభ్యర్థన సదస్సు" నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, మేధావులు పాల్గొననున్నారని చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు అఖిలపక్ష నాయకులు హాజరవుతారని వెల్లడించారు. ఉద్యమ సమయంలో జర్నలిస్టులు, ఉద్యోగులు పోరాడిన స్ఫూర్తితోనే ఈ విలీన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇది రాజకీయ అంశం కాకుండా భద్రాద్రి శ్రీరామయ్య భూములను కాపాడుతూ స్థానిక ప్రజల సౌకర్యాల కోసం చేపడుతున్న సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మరియు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సానుకూలంగా స్పందించి శాస్త్రీయ అధ్యయనం చేసి ఈ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సరైన రహదారులు, విద్యా మరియు వైద్య సౌకర్యాల కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, విలీనం జరిగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అభ్యర్థన సదస్సును విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాలు, విద్యార్థి మరియు ఉద్యోగ సంఘాలు, జర్నలిస్టులను టీజీఈజేఏసీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఆహ్వానించింది. భద్రాద్రి పునర్విభజనకు సంబంధించిన అఖిలపక్ష సమావేశ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరావు, వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, అసోసియేషన్ల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి వీక్లీ మార్కెట్లో దారుల్ ఖైర్ వారి చలివేంద్రం ప్రారంభోత్సవం





**కరీంనగర్ రూరల్,ఏప్రిల్09(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ రూరల్ కొత్తపల్లి వీక్లీ మార్కెట్లో గత మూడు సంవత్సరాల నుండి మానవ సేవే మాధవసేవ అని భావంతో కరీంనగర్ కాకుండా చుట్టుపక్క ఊర్లలో కూడా గత కొద్ది సంవత్సరాల నుండి దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వేసవి కాలంలో చలివేంద్రం ఏర్పాటు చేయడమే కాకుండా, అన్నదానం, చలికాలంలో పేద ప్రజలకు బ్లాంకెట్లు, మరియు అనేక సేవలు కుల మతాల భేదాలు లేకుండా అందరూ కలిసి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖుద్దూస్, షకీల్ అహ్మద్, రుద్రరాజు, వీర రెడ్డి, అబ్దుల్ మతిన్, అహ్మద్ అల్ జైదీ, ఇంజనీర్ షకీల్, నజీబ్ అహ్మద్, జమాలుద్దీన్, వసీయుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

# రాక్యాతండాలో మాలోత్ సెటి నాయక్ దశదిన కార్యక్రమం ఘనంగా నిర్వహణ





**రఘునాధపాలెం, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం రాక్యాతండా గ్రామంలో ఇటీవల పరమపదించిన గ్రామ పెద్ద మాలోత్ సెటి నాయక్ గారి దశదిన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు భావోద్వేగ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన నాయకులు, గ్రామస్తులు కలిసి మాలోత్ సెటి నాయక్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి గాఢంగా నివాళులు సమర్పించారు. గ్రామ అభివృద్ధి, సామాజిక సేవలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ పలువురు ప్రసంగించారు. గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సేవా భావం పెంపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొని తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్

**మహబూబాబాద్, ఏప్రిల్.09(పి.సి.డబ్ల్యూ న్యూస్):** గురువారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆర్అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో పోలీసు, జాతీయ రహదారుల విభాగం, మున్సిపాలిటీ, పీఆర్ తదితర శాఖల అధికారులతో రహదారి భద్రత జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో పాటు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ గత కమిటి సమావేశంలో కమిటి దృష్టికి వచ్చిన అంశాలు ఇచ్చిన ఆదేశాలు ఎంతవరకు అమలు అయ్యాయో అధికారులను ప్రశ్నించారు. జాతీయ రహదారి పై గుర్తించిన బ్లాక్ స్పాట్, ప్రమాదం జరిగే ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన చర్యల పై ఇచ్చిన సూచనలు ఎంతవరకు పూర్తి చేశారని జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. అనవసరపు యు టర్న్ లను తగ్గించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారులపై రాంగ్ రూట్లో వచ్చే వారిని కట్టడి చేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో వెళ్లే ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల పై ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు సంబంధిత పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చేపట్టాల్సిన చర్యల పై కమిటీకి ప్రతిపాదనలు సిఫారసు చేయాలని సూచించారు. ప్రస్తుతం పోలీస్ అధికారులు సిఫారసు చేస్తున్న ప్రతిపాదనలను వచ్చే కమిటీ సమావేశం


నాటికి పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. అవసరమున్న చోట రోడ్డు ప్రమాదాలు జరిగే స్థలాలలో హెచ్చరిక బోర్డు, జరుగకుండా ఉండడానికి వేగాన్ని నియంత్రించడానికి స్పీడ్ బ్రేకర్స్ లాంటివి పట్టాలని అన్నారు. పాటశాలల యొక్క వాహనాల యొక్క ఫిట్ నెస్ లను, డ్రైవర్ల లైసెన్స్ లను పరిశీలించాలని అన్నారు. జిల్లా స్థాయిలో అధికారులతో రోడ్ ఇన్స్పెక్షన్ బృందాన్ని తయారు చేయాలని అట్టి బృందం రహదారుల భద్రత విషయంలో తీసుకున్న నిర్ణయాలకు జరిగిన పనులను పరిశీలిస్తారని అన్నారు. అదేవిధంగా గ్రామ స్థాయిలో కూడా గ్రామ స్థాయి రోడ్డు భద్రత కమిటీ ని నియమించి అందులో ప్రజాప్రతినిదులని, యువకులను, మహిళలను, అన్ని శాఖల అధికారులతో గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు పనిచేస్తుందన్నారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్.పి డాక్టర్ శబరీష్ రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన పలు చర్యల పై సూచనలు చేసారు. ట్రాఫిక్ రూల్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. జిల్లాలో రవాణా, పోలీసు శాఖ అధికారులు ట్రాఫిక్ రూల్స్ అమలుపై పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అధిక లోడు తో ప్రయాణించే ఆటో రిక్షాలు, బైక్ లపై ముగ్గురు ప్రయాణించే వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలో, మున్సిపల్ పరిధిలలో ప్రముఖమైన వ్యక్తులతో రహదారి భద్రత పై ప్రచారాన్ని చేయించాలని, సమావేశాలు నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలలో జరిగే వార్డు సభలలో స్థానికంగా పోలీసు అధికారుల సలహా సూచనలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థలు, రెవెన్యు అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, కె.అనిల్ కుమార్, అడిషనల్ ఎస్.పి తిరుపతి రావు, జాతీయ రహదారుల విభాగం, మున్సిపాలిటీ, పీఆర్ ,మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు రైతులు ఉసురు పోసుకోవాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారే తప్ప గన్ని సంచులు, లారీలు జాడలేదు
- మాజీ జెడ్పిటిసి బీఆర్ఎస్ నేత కట్టా అజయ్ కుమార్




**కల్లూరు, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపుతో గురువారం కల్లూరులోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యులు కట్టా అజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. రైతుల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పడం తప్ప, ఇప్పటి వరకు గన్ని సంచులు, లారీలు అందుబాటులోకి రాలేదని ఆరోపించారు. దీంతో రైతులు పండించిన పచ్చి ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు మేలు చేసే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు, ప్రజలకు సమాన న్యాయం జరిగిందని, అప్పటి పాలనలో రైతు ఎన్నడూ ఇబ్బందులు పడలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, రెండున్నర సంవత్సరాల కాలంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదన్నారు. అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కేసీఆర్ పాలనలోనే జరిగిందని పేర్కొన్నారు. పురపాలక సంఘం 18 వార్డ్ కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ మాట్లాడుతూ రైతులు పండించిన వరి, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రం అడ్డుకుంటోందని చెప్పడం కాంగ్రెస్ నాయకుల బలహీనతను చూపిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యర్రబోయినపల్లి గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు మేకల కృష్ణ, కౌన్సిలర్ మహమ్మద్ ఇస్మాయిల్, పోట్రు కిరణ్, ఎస్కే కమ్లి, కాటమనేని వెంకటేశ్వరరావు, పుసులూరి శ్రీనివాసరావు, కొరకొప్పు ప్రసాద్, కట్టా అర్లప్ప, సరాబు వెంకటేశ్వరరావు, ఖమ్మంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



### రైతులకు అండగా ప్రభుత్వం ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పిస్తామని నాయకుల హామీ

**కల్లూరు, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మండలంలోని అప్పయ్య శివాలయం ప్రాంగణంలో గురువారం మెప్మా ఆధ్వర్యంలో స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు హాజరై కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజకు గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, మధ్యవర్తుల మోసాలకు గురికాకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం పోచారం గ్రామంలో కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ నీరజ భాగం ప్రభాకర్ మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తోందని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు ఆర్థికంగా బలపడేందుకు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారి రూప, ఎమ్మార్వో బ్రహ్మేశ్వరరావు, ఆర్ఐ సుజాత, గ్రామ దీపిక నాగలక్ష్మి, ఐకెపి సభ్యులు బొల్లం చంద్రకళ, షేక్ ఫరహన, గాలిబి హారిక, మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు, కిష్టంశెట్టి లక్ష్మీ కొండలరావు, కాంగ్రెస్ నాయకులు కుసునూరు బాలనాగేశ్వరరావు, గుండ్ల రవీంద్ర, కుంచాల గురవయ్య, బొల్లం ఉపేందర్, బొడ్డు తిరుపతిరావు, సంబంధిత అధికారులు, రైతులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ముద్దసాని ఆశయాలను కొనసాగిస్తాం...






**- రైతులు, పేద ప్రజల కోసం నిరంతరం పరితపించిన నాయకుడు**

**- వచ్చే 15వ వర్ధంతి నాటికి జమ్మికుంటలో విగ్రహం.**

**- దామోదర్ రెడ్డి విగ్రహావిష్కరణ సభలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు.**



**అలుగునూర్,ఏప్రిల్09(పీసీడబ్ల్యూ న్యూస్):** రైతుల కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి నిరంతరం కృషి చేశారని, ఆయన ఆశయాలను సదా కొనసాగిస్తామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న 15వ వర్ధంతి కార్యక్రమం రోజున జమ్మికుంటలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి పదివేల మందితో సభ నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. మాజీ మంత్రి, దివంగత ముద్దసాని దామోదర్ రెడ్డి 14వ పురస్కరించుకొని మానకొండూరు మండలం సదాశివ పల్లి జంక్షన్ లో నెలకొల్పిన ఆయన వర్ధంతిని పురస్కరించుకుని గురువారం ఆయన కాంస్య విగ్రహాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ఆవిష్కరించారు. సర్దార్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారుఅనంతరం అలుగునూరులోని శ్రీ లక్ష్మీ నరసింహ కన్వెన్షన్ లో నిర్వహించిన ముద్దసాని దామోదర్ రెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ పేద ప్రజలు, కార్యకర్తల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నదామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఎప్పుడో ఏర్పాటు చేయాల్సి ఉండేదని, అనివార్య కారణాలవల్ల కార్యరూపం దాల్చలేదన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నాయకత్వం వహించిన దామోదర్ రెడ్డి ఎంతోమంది నాయకులను తీర్చిదిద్దారని అన్నారు. తనతో పాటు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యే రామ్ రెడ్డి లను ఎమ్మెల్యేలను చేసిన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. దామోదర్ రెడ్డి వల్లనే తాను ఈ స్థాయికి వచ్చానని విజయ రమణారావు సగర్వంగా చెప్పారు. ప్రజలతో, పార్టీ నాయకులు కార్యకర్తలతో ఎలా ఉండాలో, వారికి దగ్గరగా ఉండి ఎలా పనులు చేయాలో దామోదర్ రెడ్డిని చూసి నేర్చుకున్నానని తెలిపారు. మా సోదరుడు చనిపోతే తమకు దగ్గరుండి పని చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా ప్రతిపక్ష హోదాలో ఉన్నటువంటి ఏకైక ఎమ్మెల్యే ముద్దసాని దామోదర్ రెడ్డి అని, 1994లో జరిగిన ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. నిరంతరం ఆయన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం, రైతుల కోసం కృషి చేశారని అన్నారు. కమలాపూర్ నియోజకవర్గంలో ఒక్క మడి కూడా ఎండకుండా కాలువ ద్వారా నిరంతరం నీళ్లు పారించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆనాడు గ్రామాల్లో నక్సలైట్ల ఉద్యమం కొనసాగుతున్న సందర్భంలో చాలామంది యువకులు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఎన్కౌంటర్ల పాలు కాకుండా, పోలీసు దెబ్బలు తినకుండా కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. తనను నమ్ముకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు న్యాయం చేశారని అన్నారు. ఆయన ఒక్క పిలుపు ఇస్తే పదివేల మంది కార్యకర్తలు ఒక చోటికి చేరేవారన్నారు. కమలాపూర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీకి కంచుకోటలా తయారు చేశారని,ఇప్పటికీ ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలవలేదని అన్నారు. రెండు దశాబ్దాల పాటు వరుస విజయాలతో దూసుకుపోయిన దామోదర్ రెడ్డి,2004 ఎన్నికల్లో అనారోగ్య కారణాల వల్లనే ఆయన ఓటమి చెందారని తెలిపారు. దామోదర్ రెడ్డి భౌతికంగా లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన గురించి తలవని ఊరు, మనిషి లేదని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని విజయ రమణారావు పిలుపునిచ్చారు. పేద ప్రజల పక్షపాతి దామోదర్ రెడ్డి..మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణరెండు దశాబ్దాల పాటు సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా మంత్రిగా పని చేసిన ముద్దసాని దామోదర్ రెడ్డి పేద ప్రజల పక్షపాతి అని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ అన్నారు. ముద్దసానిది మా పక్క ఊరే కావడంతో ఆయన వద్దకు ఏ పనికి వెళ్లినా కూడా కాదనకుండా చేశారని గుర్తు చేశారు. ఆయన ఫోను తీశాడు అంటే ఆ పని కచ్చితంగా కావాల్సిందేనని అన్నారు. ఆయనను నమ్ముకున్న పార్టీ కార్యకర్తలు, ప్రజలకు ఎంతో సేవ చేశాడని గుర్తు చేశారు. దేవాలయాల్లోకి దళితులను రానివ్వ లేని రోజుల్లో ఇల్లందకుంట దేవస్థానానికి దళితుడిని చైర్మన్ చేసిన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. తన కుటుంబ సభ్యులు వ్యతిరేకించినా కూడా ఒక దళితురాలిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారని అన్నారు. దామోదర్ రెడ్డి విగ్రహాన్ని దామోదర్ రెడ్డి నాయకత్వం ఎంతోమందికి రోల్ మోడల్ గా నిలిచిందని, ఆయన నాయకత్వంలో పలువురు ఎమ్మెల్యేలుగా, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యారని అన్నారు. దామన్న అడుగుజాడల్లో నడుస్తున్న ప్రభుత్వ విప్ విజయ రమణారావు ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడతామని సత్యనారాయణ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాను శాసించిన ఏకైక నాయకుడు దామోదర్ రెడ్డి అని,ఆ నాయకుని వర్ధంతిని మనం జరుపుకోవడం సంతోషకరమన్నారు. ముద్దసానికి కృతజ్ఞతగా సదాశివపల్లిలో విగ్రహాన్ని నెలకొల్పామని కవ్వం పల్లి వివరించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దామోదర్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కూడలిని మంచి ఐలాండ్ గా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు నాటి టీడీపీ నాయకులు దామోదర్ రెడ్డితో గడిపిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కొందరు ఉద్వగానికి లోనయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ ముద్దసాని దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రజలకు చేసిన సేవలు, ఆయన అనుసరించిన విధానాలు రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యువకులు రాజకీయాల్లోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కె శ్రీనివాస్,పెద్దపల్లి గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పాతుపల్లి ఎల్లయ్య, హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితెల ప్రణవ్ బాబు, దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ముద్దసాని పురుషోత్తం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు కొత్తూరి జగన్ గౌడ్, వాసాల రమేష్, డాక్టర్ పి. రవీందర్ రావు, కర్రు నాగయ్య, మాదాడి శ్రీనివాస్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, తగ్గు దామోదర్,ఆకుల నరసయ్య, మినుపాల ప్రకాష్ రావు, అక్కపాక తిరుపతి, కొత్త తిరుపతిరెడ్డి, కందుల ఆది రెడ్డి, చందా గాంధీ,బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఊకంటి మధుకర్, పడాల అజయ్, పొనగంటి మల్లయ్య, కట్టంగూరి శ్రీకాంత్ రెడ్డి, రామస్వామి, రఘు, కార్పొరేటర్ నందిని, బండారి రమేష్, గోపు మల్లారెడ్డి, రవి యాదవ్, కంది అశోక రెడ్డి, కంది లక్ష్మీనారాయణ రెడ్డి,మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, చింతల లక్ష్మారెడ్డి, నోముల అనిల్, రవీంద్ర చారి, తాళ్లపల్లి సంపత్ గౌడ్ జావా శ్రీనివాసరెడ్డి, ముసుకు ఉపేందర్ రెడ్డి, గోపగోని బసవాగౌడ్, ముఖ్యసా రత్నాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు ప్రత్యేక చర్యలు

- 16వ వార్డులో తూరల ఏర్పాటు పనులు ప్రారంభం
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యమన్న రాంబాబు





**కల్లూరు, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ 16వ వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి 16 వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. వార్డులో నీటి నిల్వలు, మురుగు పారుదల సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తూరల ఏర్పాటు పనులను ప్రారంభించి వేగంగా కొనసాగిస్తున్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కౌన్సిలర్ రాంబాబు ముందడుగు వేస్తున్నారు. ఈ పనులను కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కౌన్సిలర్ ఉబ్బన రాంబాబును అభినందించారు. కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు మాట్లాడుతూ వార్డు అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని, ప్రజలకు అవసరమైన ప్రతి మౌలిక సదుపాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వార్డు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కెనరా బ్యాంక్ ముందు దళారుల దందా..?

- గోల్డ్ రీన్యూవల్ పేరుతో భారీ వసూళ్లు ప్రజల్లో ఆగ్రహం




**ములుగు జిల్లా, ఏప్రిల్09 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఏటూర్ నాగారం మండల కేంద్రంలో సంచలనానికి దారి తీసే అంశం వెలుగులోకి వస్తోంది. మండలంలోని కెనరా బ్యాంక్ ముందు కొందరు దళారులు గోల్డ్ లోన్ రీన్యూవల్ పేరుతో ప్రజలను దోచుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, 1 లక్ష గోల్డ్ లోన్ రీన్యూవల్ కోసం దళారులు సుమారు 2000 వరకు వసూలు చేస్తున్నారని తెలుస్తోంది. బ్యాంక్‌కు నేరుగా వెళ్లే వారికి పనులు ఆలస్యంగా జరుగుతుండగా, మధ్యవర్తుల ద్వారా వెళ్లిన వారికి మాత్రం వేగంగా సేవలు అందుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.దీంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. "బ్యాంక్ ముందు దళారులు ఎలా పనిచేస్తున్నారు?", "ఎవరైనా వారి వెనుక ఉన్నారా?" అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా, బ్యాంక్ సిబ్బంది సహకారం ఉందా..? అనే అంశంపై కూడా స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇవి కేవలం ఆరోపణలేనని, దీనిపై స్పష్టమైన నిర్ధారణ అవసరం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

## 7 కోట్లతో పేరువంచ కుప్పెనకుంట్ల బీటీ రోడ్డు పనులకు శ్రీకారం

- సర్పంచ్ కీసర నిర్మల చేతుల మీదుగా ప్రారంభం



**కల్లూరు, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో గురువారం ఉదయం 7 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పేరువంచ నుండి కుప్పెనకుంట్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు దయానంద్ ప్రత్యేక కృషితో మంజూరైన ఈ అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రోడ్ల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ బీటీ రోడ్డు నిర్మాణంతో పేరువంచ, కుప్పెనకుంట్ల గ్రామాల ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్‌కు సులభంగా తరలించుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల నీటి సమస్యను పరిష్కరించాలి

- మున్సిపల్ చైర్మన్‌కి వినతి




**కల్లూరు, ఏప్రిల్ 09 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో గత కొంతకాలంగా నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని పరిష్కరించాలని కోరుతూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ శ్రీనివాసులు తన సిబ్బంది కలిసి కల్లూరు మున్సిపల్ చైర్మన్ దారవత్ మోహన్ నాయక్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ చైర్మన్ సమస్యను వివరిస్తూ పాఠశాలలోని మోటారు బోరు గత మూడు నెలల నుండి పనిచేయకపోవడం వల్ల 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న సుమారు 85 మంది విద్యార్థినులు నీటి కోసం అల్లాడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం విద్యార్థినులందరూ ఒకే ఒక చేతి పంపు (హ్యాండ్ పంపు)పై ఆధారపడాల్సి వస్తోందని, చిన్న పిల్లలు నీటిని తోడుకోవడం వల్ల తీవ్ర శారీరక శ్రమకు గురవుతున్నారని పేర్కొన్నారు. స్నానాలకు, మరుగుదొడ్లకు నీరు సరిపోక విద్యార్థినులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతిపత్రం స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ దారవత్ మోహన్ నాయక్ గారు సానుకూలంగా స్పందించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, విద్యార్థినుల ఇబ్బందులు తొలగించేలా తక్షణమే బోరుకు మరమ్మతులు చేయిస్తామని లేదా కొత్త బోరు వేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

# 11న జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతి

- పూలే జయంతి రాష్ట్ర పండుగగా అధికారిక నిర్వహణ
- విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహణ : మంత్రి సవిత





**అమరావతి ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈ నెల 11న బడుగుల ఆశాజ్యోతి మహ్మాత్మా జ్యోతిరావు పూలే ద్విశతబ్ది జయంతి ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పూలే జయంత్యోత్సవం నిర్వహించనున్నామన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా విద్య, దళిత, బడుగు వర్గాల హక్కుల కోసం, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన కోసం పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని ధారపోశారన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను స్థాపించారన్నారు. ఈ నెల 11న మహత్మా జ్యోతిరావు పూలే ద్విశతాబ్ది జయంతిని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి పూలే జయంత్యోత్సవం నిర్వహించనున్నామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్ కు చెందిన శిల్ప కళాకారులు రూపొందించిన జ్యోతిరావు పూలే విగ్రహ నమూనాలను తన క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత పరిశీలించారు. వాటిని రూపొందించిన కళాకారులను మంత్రి అభినందించారు. ఈ సమావేశంలో పలువురు కార్పొరేషన్ చైర్మన్లు నందం అబద్ధయ్య, మల్లె ఈశ్వరరావు, ఎర్రిబోతు రమణరావు, వీరంకి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వప్రకాష్ వంటి వైద్యులు సమాజానికి ఆదర్శం

- తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు దాసరి నరేష్, తాళ్లూరి నరసింహారావు
- స్నేహసౌహార్ద్రాల నడుమ గ్రామీణ వైద్యుని గృహప్రవేశం
- సహచరుల ఆశీస్సులతో వింజమూరి విశ్వప్రకాష్ కొత్త ఇంటి పయనం ప్రారంభం





**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** విశ్వప్రకాష్ వంటి గ్రామీణ వైద్యులు సమాజానికి ఆదర్శమని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు దాసరి నరేష్, తాళ్లూరి నరసింహారావు అన్నారు. వరంగల్ జిల్లాలో మణికంఠ కాలనీ, ఎనుమాముల ప్రాంతం ఆద్యంతం ఆనందోత్సాహాలతో గ్రామీణ వైద్యుడు వింజమూరి విశ్వ ప్రకాష్ నూతన గృహప్రవేశం గురువారం కళకళలాడింది. తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యుడు, గ్రామీణ వైద్యుడు వింజమూరి విశ్వ ప్రకాష్ నూతన గృహప్రవేశం కార్యక్రమం స్నేహసమ్మేళనం, అనుబంధాల సందడిగా మారింది. ఈ సంతోష క్షణాన్ని పంచుకునేందుకు సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పెద్ద ఎత్తున హాజరై విశ్వ ప్రకాష్ కుటుంబానికి ఆశీస్సులు అందించారు. రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరి నరసింహారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నారపు నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాపోగు వీరభద్రం తదితరులు ప్రత్యేకంగా పాల్గొని ఈ వేడుకకు మరింత వెలుగునిచ్చారు. అలాగే జిల్లా అధ్యక్షులు మర్రి నరేష్, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు తుప్పతి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కాకటి కరుణాకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు శీల బాలకృష్ణారెడ్డి, కొనిజర్ల మండలం కార్యవర్గ సభ్యుడు ధర్నాల లోకేష్‌తో పాటు సంఘ సభ్యులు కూడా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆరోగ్యానికి అంకితభావంతో పనిచేస్తున్న విశ్వ ప్రకాష్ వంటి వైద్యులు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఆయన కొత్త ఇంటి పయనం ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధితో నిండాలని ఆకాంక్షించారు. గృహప్రవేశం కేవలం ఒక ఇంటి ప్రారంభం మాత్రమే కాకుండా, సహచరుల మధ్య ఉన్న అనుబంధం, పరస్పర మద్దతు, మానవీయ విలువల ప్రతిబింబంగా నిలిచింది. స్నేహం, సేవా భావం, సహకారం కలిసి ఒక కుటుంబ వేడుకను సంఘ ఉత్సవంగా మార్చిన ఈ కార్యక్రమం అందరి హృదయాలను హత్తుకుంది.

# చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించాలి: వైద్య అధికారి డాక్టర్ తేజస్వి

## వజ్రకరూరు మండలంలో పోషణ్ అభియాన్ కార్యక్రమం ప్రారంభం



**వజ్రకరూరు ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమం మండల వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ ఆశ్రా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ....చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రధాన లక్ష్యం: 0–6 ఏళ్ల పిల్లల మెదడు వికాసం పోషకాహార ఫలితాలను మెరుగుపరచడం. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, కుమార్ స్వామి, సూపర్వైజర్ నాగ శంకర్, ఫార్మసిస్ట్ రామచంద్రనాయక్, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, స్టాఫ్ నర్స్ లలితమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు రజియా, హసీనా ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు , హెల్త్ అసిస్టెంట్ లు అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా స్వరాలపై కఠిన చట్టాల ప్రయోగం ఆందోళనకరం

## సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.ఎస్. చక్రవర్తి

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావుపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఏ) 'ఉప చట్టం' కింద కేసు నమోదుచేసి, నోటీసు జారీ చేయడాన్ని సీనియర్ జర్నలిస్ట్, ఫెడరేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.ఎస్. చక్రవర్తి తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై మాట్లాడే స్వరాలను కఠిన చట్టాల కత్తితో భయపెట్టే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి శుభ సూచికలు కావని ఆయన స్పష్టం చేశారు. పేదల పక్షాన నిలబడి, హక్కుల కోసం పోరాడే నాయకులు, ఉద్యమకారులపై కేసులు, నోటీసులు, ఒత్తిడులతో బలహీనుల చేసే ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో విభేద స్వరాలు, విమర్శలు, ప్రజా చర్చలు సహజమని, వాటిని అణచివేయాలనే వైఖరి ప్రజాస్వామ్య వ్యవస్థలపైనే అనుమానాలు పెంచుతుందని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను లక్ష్యంగా చేసుకోవడం సమాజానికి మేలు చేయదని వ్యాఖ్యానించారు. పోటు రంగారావు వంటి ప్రజా నాయకులపై నమోదైన కేసులను పునర్విమర్శించి, అవసరమైతే ఉపసంహరించుకోవాలని టి.ఎస్. చక్రవర్తి డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలను అణచివేయడంపై దృష్టి పెట్టడం కంటే, ప్రజలు లేవనెత్తుతున్న అసలు సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని కోరారు. చట్టాలు ప్రజల రక్షణ కోసం ఉండాలి గానీ, ప్రజా స్వరాలను కట్టడి చేయడానికి ఆయుధాలుగా మారకూడదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలు, ఆవేదనలను వినిపించే వేదికలు బలపడాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ హక్కులు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, ప్రజా చర్చలకు తగిన గౌరవం లభించినప్పుడే ప్రజాస్వామ్యం బలపడు తుందని, సమాజంలో శాంతి, న్యాయం, పరస్పర గౌరవం నిలవాలంటే వ్యవస్థలు మరింత బాధ్యతా యుతంగా వ్యవహరించాలని టి.ఎస్. చక్రవర్తి అన్నారు.



# అన్నారుగూడెంలో ఇందిరమ్మ గృహాల సర్వే ప్రక్రియ వేగవంతం




**తల్లాడ, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మండల పరిధిలో అన్నారుగూడెం పంచాయతీలో గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ నేతృత్వంలో రెండవ విడత ఇందిరమ్మ గృహాల సర్వే ప్రక్రియ వేగవంతం అయ్యింది. గురువారం సర్పంచ్ ప్రభాకర్ తానే స్వయంగా పంచాయతీ సిబ్బందితో స్థానికంగా ఉన్న గృహాలు సందర్శించి, గృహాల యొక్క స్థితిని తెలుసుకుంటున్నారు. నిర్మాణానికి యోగ్యమైన ఇంటి స్థలాన్ని పరిశీలించి, కుటుంబ ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకొని గృహాన్ని నిర్మించుకునేందుకు తగు అవకాశాలపై పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వరావుతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సంబంధిత వార్డు మెంబర్, యువ నాయకులు రాచబంటి వంశీ, స్థానిక నాయకులు ఇస్నపల్లి శ్రీనివాసరావు, రాచబంటి సూరి, చందు, కొత్తూరి శ్రీనివాసరావు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పస్కాపండుగ మహాదినం




- బైబిల్ గ్రంథం ప్రామాణికంగా మేలైన దానిని వెతికి వెంబడించండి
- అబద్ధపుబోధ పాపానికి నడిపించును
- మెస్సీయ మరణదినం పస్కా పండుగ, గుడ్ ఫ్రైడే కాదు
- యావే సమాజ ప్రార్థన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్





**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ను ప్రామాణికంగా చేసుకొని మేలైన దానిని వెతికి వెంబడించాలని యావే సమాజ ప్రార్థన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. ఖమ్మం నగరంలోని రమణగుట్ట యావే సమాజ ప్రార్థన మందిరంలో గురువారం పస్కా పులియని రొట్టెల పండుగ చివరిదినం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాస్టర్ పాలడుగు రత్నపాల్ బైబిల్ గ్రంధాన్ని బోధిస్తూ.. బైబిల్ క్యాలెండర్ లోని అబీబ్/నీసాను 14 న ఏప్రిల్ ఒకటవ తేదీ సాయంత్రం నుండి పస్కా పండుగ ప్రారంభమవుతుందన్నారు. ఈ పస్కా పండుగ పాపములను శుద్ధి చేసుకునే పండుగ అన్నారు. అబద్ధపుబోధ పాపానికి నడిపించును అన్నారు. పస్కా పండుగ బైబిల్ మొత్తంలో 48 సార్లు పాత నిబంధనలో, 31 సార్లు కొత్త నిబంధనలో మొత్తంగా 79 సార్లు వ్రాయబడిందన్నారు. పులిని రొట్టెల పండుగ గూర్చి బైబిల్ గ్రంథము నందు 51 సార్లు పాత నిబంధనలో, 9 సార్లు కొత్త నిబంధనలో మొత్తంగా 60సార్లు వ్రాయబడిందన్నారు. బైబిల్ గ్రంథం ప్రకారం మెస్సీయ మరణదినం పస్కా పండుగ అని, గుడ్ ఫ్రైడే కాదన్నారు. బైబిల్ గ్రంధాన్ని ప్రామాణికంగా తీసుకొని పండుగలు దినాలను ఆచరించాలని అన్నారు. పండుగ సందర్భంగా విశ్వాసులు యాషువ మెస్సియా పాటలు పాడి ఆనందింపజేశారు. ఈ పస్కా పండుగ, పులియని రొట్టెల పండుగ చివరిదినంలో బొజ్జ వివేక్, మోదుగు మోషే, భూక్య రూప్లాల్, బాసిపొంగు ప్రసాద్, వడ్లమూడి ప్రశాంత్, ఆంబోజి జీవరత్నం, వంగూరి ఏలియా, కొరకొప్పుల డేవిడ్, వి శామ్యూల్, జకరయ్య, దానియేలు, గడ్డం ఏబేలు, పాలడుగు అనిత, పావని, కలమ్మ, ఎస్తేరు, సుజాత, సునీత, సుధా, రూతు, యమామి, హనన్య, కరుణ, రిబ్కా, శ్రీలేఖ, రక్షణ, కమల్ షైనీ, రామ్ స్నేహిత్, ప్రిన్స్ రూబెన్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు. సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.






# ‘డెకాయిట్‘తో కొంచెం రొమాన్స్ .. మరి కొంచెం యాక్షన్ : మృణాల్!

వెండితెరపై బంగారు తీగలా కనిపించే హీరోయిన్స్ ను చూస్తూ ప్రేక్షకులు కదలడం మరిచిపోతుంటారు .. ఒక్కోసారి కథను కూడా మరిచిపోతుంటారు. హీరోయిన్స్ గ్లామరస్ గా కనిపించాలనే ఆడియన్స్ కోరుకుంటారు. ఇక పాత్రను బట్టి వాళ్ల నటన కనెక్ట్ కావడం .. కాకపోవడం జరుగుతూ ఉంటుంది. అయితే హీరోయిన్స్ మాత్రం గ్లామరస్ గా కనిపించడం కంటే, కాస్త బరువైన .. లోతైన పాత్రలను చేయడానికే ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. అలాంటి ఒక డిఫరెంట్ రోల్ తనకి ‘డెకాయిట్‘లో లభించినందుకు మృణాల్ ఠాకూర్ చాలా మురిసిపోతోంది. అడివి శేష్ జోడీగా ఆమె చేసిన ఈ సినిమా, రేపు విడుదలవుతోంది. ఈ సినిమాలో తన పాత్ర చాలా లోతైనదిగా కనిపిస్తుందని ఆమె ఇంటర్వ్యూలలో చెబుతూ వచ్చారు. ఒక పాపకు తల్లిగా తాను కనిపిస్తాననీ, బరువైన ఆ పాత్ర సహజత్వానికి చాలా దగ్గరగా ఉండటం వలన, వెంటనే ఆ పాత్రలో లీనమైపోయేదానినని అన్నారు. ఇక ఈ సినిమాలో రొమాన్స్ తో పాటు యాక్షన్ దృశ్యాలలోను తాను నటించానని చెప్పారు. ఈ రెండింటిలో రొమాన్స్ సీన్స్ లో చేయడమే తనకి కష్టంగా తోచిందని అన్నారు. మృణాల్ ఠాకూర్ లో మంచి నటి ఉందనే విషయాన్ని ‘సీతారామం‘ నిరూపించింది. ఆ సినిమా ఆమెకి సక్సెస్ తో పాటు, మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆ తరువాత ఆమె చేసిన సినిమాలేవీ మళ్లీ ఆ స్థాయిలో మాట్లాడుకునేలా చేయలేకపోయాయి. ‘ది ఫ్యామిలీ స్టార్‘ ఆమె అభిమానులను బాగా నిరాశపరిచింది. ఆ తరువాత ఆమె నుంచి వస్తున్న ఈ సినిమా, భారీ హిట్ అందుకోవడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది.

# రేణు దేశాయ్‌పై అసభ్యకర కామెంట్..

## గుంటూరు వ్యక్తి అరెస్ట్




నటి రేణు దేశాయ్ సోషల్ మీడియా రీల్‌పై అసభ్యకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్య పోస్ట్ చేసినందుకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ఓ వ్యక్తిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై రేణు దేశాయ్ ఇటీవల చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు.

చెన్నయ్య రుంజాల అనే వ్యక్తి తన యూట్యూబ్ ఖాతా నుంచి రేణు దేశాయ్ రీల్‌ను చూసి, దానిపై అనుచిత వ్యాఖ్య చేసినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. నిందితుడు గుంటూరులో ఉన్నట్లు తెలుసుకుని, అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో నిందితుడు తన ఫోన్ నుంచే ఆ కామెంట్ పెట్టినట్లు అంగీకరించాడు.

ఆన్‌లైన్‌లో తనపై అసభ్యకరంగా మాట్లాడుతున్న వారిపై, తన వ్యక్తిగత జీవితంలోకి చొరబడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రేణు దేశాయ్ ఈ నెల ప్రారంభంలో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో విడాకులైనప్పటి నుంచి తాను వేధింపులు ఎదుర్కొంటున్నానని ఆమె గతంలో తెలిపారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అసభ్యకరమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయవద్దని అధికారులు హెచ్చరించారు. అభ్యంతరకరమైన కంటెంట్ పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ నేరాల గురించి 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్




అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది. ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. ‘పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి‘ అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.


---------

# హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు

వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా – కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.




# పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ



రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.